తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

బుధవారం, డిసెంబర్ 24, 2025 | సంపుటి-2 సంచిక-10 పేజీలు-13

The Largest Readers Local Digital Daily

## కేసీఆర్ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలను ఎందుకు పూర్తి చేయలేదు



- పాలమూరు ఎంపీగా కేసీఆర్ ఏం చేశారు
- పదేళ్లలో గజ్వేల్ కు పాలమూరుకు ఎన్ని నిధులు ఇచ్చావో చెప్పాలి
- దేశాన్ని,రాష్ట్రాలను ఏలేది బీజేపీయే
- ఇతర పార్టీలో గెలిచినోళ్లకు కండువాలు వేసి గెలిచినమంటున్న కాంగ్రెస్
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

3






## ఇసుక మాఫియాపై బీఆర్ఎస్ కన్నెర్ర..

సిరి ఎఫెక్ట్

సిరి ఎఫెక్ట్..సిరి ఎఫెక్ట్

- అక్రమ రవాణాను ప్రోత్సహిస్తున్న అధికారులు
- అడ్డుకునే వారిపై ఎమ్మెల్యే అనుచరుల బెదిరింపులు
- అనుమతులు లేకున్నా అడ్డగోలు దందా
- హైదరాబాద్, బీదర్, జహీరాబాద్ ప్రాంతాలకు తరలింపు
- జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేసిన నో రెస్పాన్స్
- మాజీ కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లిన పద్మా దేవేందర్ రెడ్డి
- ఇసుక తోడేళ్ల ఆగడాలు ఆపేవరకు పోరాటం చేస్తామంటున్న బిఆర్ఎస్ నేతలు
- రైతులతో కలిసి ఫీల్డ్ విజిట్ చేసిన బిఆర్ఎస్ నిజ నిర్ధారణ కమిటీ
- కలెక్టర్ ను మరోమారు కలిసిన బిఆర్ఎస్ నేతలు

వివరాలు 2లో

హల్దీ వాగులోంచి ఇసుక మాఫియా అక్రమంగా ఇసుక తరలిస్తోంది. 45 రోజులు గా అధికార పార్టీకి చెందిన నేతలు ముఠా గా ఏర్పడి టిప్పర్ల తో వేలాది టన్నుల ఇసుకను హైదరాబాద్, బీదర్, జహీరాభాద్ ప్రాంతాలకు తరలించి కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు.అక్రమ ఇసుక రవాణా పై సిరి న్యూస్ ఇప్పటికే పలు కథనాలతో అక్షర పోరాటం చేసింది. సిరి కథనాలతో కదిలిన బిఆర్ఎస్ నిజ నిర్ధారణ కమిటీ వేసింది. మంగళవారం కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి నియోజకవర్గ ఇంచార్జీ కంటా రెడ్డి తిరుపతి రెడ్డి లు రైతులు, బిఆర్ఎస్ నేతలతో కలిసి మెదక్ మండలం సంగాయిగూడ తండా శివారుని హల్దీ వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ప్రాంతాన్ని సందర్శించారు.వాగులో వేసిన రోడ్డును పరిశీలించారు. రైతులతో మాట్లాడారు.జేసిబి లను, టిప్పర్లను సీజ్ చేయాలని బిఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. అక్రమ ఇసుక రవాణాను ఆపేవరకు పోరాటం చేస్తామని తేల్చిచెప్పారు.

ఉమ్మడి మెదక్ బ్యూరో, (సిరి న్యూస్)

## మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

6

- నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపుకు కృషి
- నేడు నర్సాపూర్‌లో బీఆర్ఎస్ సర్పంచ్‌ల సన్మానం
- హాజరుకానున్న మాజీ మంత్రి హరీష్‌రావు



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గం లో బీఆర్ఎస్ మద్దతుదారులు ఘన విజయం సాధించారు. మూడో విడత ఎన్నికల్లో 84 సర్పంచ్ స్థానాలను బీఆర్ఎస్ మద్దతుదారులు గెలుపొంది ప్రథమ స్థానంలో నిలిచారు. కాంగ్రెస్ మద్దతుదారులు 72 స్థానాలను గెలుపొందారు. అలాగే హత్నూర మండలంలో 12 స్థానాలను బీఆర్ఎస్ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. మొత్తంగా నియోజకవర్గంలో 96 సర్పంచ్‌లను బీఆర్ఎస్ గెలుపొందింది. ఇందుకు ప్రధాన కారణం స్థానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి విశేష కృషి అని చెప్పకతప్పదు.

- నర్సాపూర్, (సిరిన్యూస్)

## కొత్త పాలనకు పాత సమస్యలు !

- గ్రామాల అభివృద్ధికి నిధుల సంకటం
- సర్పంచులకు సవాల్‌గా మారనున్న అభివృద్ధి



11

ప్రజాక్షేత్రంలో గెలిచి గ్రామ ప్రథమ పౌరుడిగా ఎన్నికైన గ్రామ సర్పంచ్‌లపై పల్లె ప్రజలు చాలా ఆశలు పెట్టుకున్నారు. పాత సమస్యలతో పాటు కొత్త ఆశలు చిగురించాయి. ముఖ్యంగా పారిశుద్ధ్యం.. నీటి ఎద్దడి, వీధిలై ట్లు, సీసీ రోడ్లు, మురుగు కాలువలు ఇలా పలు సమ స్యలు పాతవే అయినా.. కొత్త సర్పంచులు వాటి ప్రాధా న్యాన్ని గుర్తించి పరిష్కరిం చాలని ప్రజలు భావిస్తున్నారు. కాగా నూతన సర్పం చులు, వార్డు సభ్యులు రానున్న ఐదేళ్లలో పల్లె దశ మార్చేలా ప్రణాళికతో ముందుకు సాగాలని ఆశిద్దాం.

వెల్దుర్తి, (సిరి న్యూస్)

## శాంతి, సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

ఏసు ప్రభువు చూపిన మార్గంలో నడవాలి..

- సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లివిరియాలి
- తమ మతాన్ని ఆరాధిస్తూనే, ఇతర మతాలను గౌరవించాలి
- క్రిస్మస్ వేడుకల్లో మంత్రి దామోదర్ రాజనర్సింహ

5









సిరి ఎఫెక్ట్

# ఇసుక మాఫియాపై బీఆర్ఎస్ కన్నెర్ర

## అక్రమ రవాణాను ప్రోత్సహిస్తున్న అధికారులు

- **అడ్డుకునే వారిపై ఎమ్మెల్యే అనుచరుల బెదిరింపులు**
- **అనుమతులు లేకున్నా అడ్డగోలు దందా**
- **హైదరాబాద్, బీదర్, జహీరాబాద్ ప్రాంతాలకు తరలింపు**
- **జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేసిన నో రెస్పాన్స్**
- **మాజీ కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లిన పద్మా దేవేందర్ రెడ్డి**
- **ఇసుక తోడేళ్ల ఆగడాలు ఆపేవరకు పోరాటం చేస్తామంటున్న బిఆర్ఎస్ నేతలు**
- **రైతులతో కలిసి ఫీల్డ్ విజిట్ చేసిన బిఆర్ఎస్ నిజ నిర్ధారణ కమిటీ**
- **కలెక్టర్ ను మరోమారు కలిసిన బిఆర్ఎస్ నేతలు**

**ఉమ్మడి మెదక్ బ్యూరో:డిసెంబర్ 23(సిరి న్యూస్) :** మెదక్ మండలం సంగాయిగూడ తండా హల్దీ వాగులో అధికార పార్టీ నాయకులు రోడ్ వేసి మరి 45 రోజులుగా అక్రమంగా ఇసుకను జహీరాబాద్, బీదర్, హైదరాబాద్ తరలిస్తున్నరు.హల్ది వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని ఖండిస్తూ హల్ది వాగు వద్ద రైతులతో కలిసి వద్ద బిఆర్ఎస్ నేతలు నిరసన వ్యక్తం చేశారు.గత నెల 45 రోజులుగా ఇసుక దొంగ రవాణా జరుగుతోంది. ఇక్కడున్న అధికారులు, పోలీసులు, కాంగ్రెస్ నాయకులకు ఎమ్మెల్యే వత్తాసు పలుకుతున్నారు. ఇక్కడి ఇసుకను హైదరాబాద్, బీదర్‌కి తరలించేస్తున్నారు. రాత్రికి రాత్రి పెద్ద పెద్ద హిటాచిలు పెట్టి, వేల టిప్పర్ల ద్వారా తరలించేస్తున్నారు. ఇక్కడ రోడ్లు పాడవుతున్నప్పటికి పట్టించుకోవట్లేదు. ఇక్కడ పంటలకు నీళ్లు నిలవకపోతే పంటలకు, రైతులకు నష్టం జరుగుతుంది అనే సోయి లేకుండా అనేక వేల టిప్పర్లలో హైదరాబాద్ నగరానికి ఇసుక తరలిస్తున్నారు. కానీ, ఇక్కడ ఇందిరమ్మ ఇళ్లకు, గుడికి, బడికి ఇసుక ఇస్తలేరు. ఎటువంటి ప్రభుత్వ పనులూ జరగట్లేదు. వాటికి ఇసుక లేదు. కానీ, బీదర్‌కి, హైదరాబాద్‌కి మాత్రం ఇసుక తరలిస్తున్నారు. గత నెల 21 తేదీన బిఆర్ఎస్ నేతలు కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలసి వినతి పత్రం ఇచ్చి ఇసుక రవాణాను, దందాను ఆపాలని కోరినప్పటికీ ఎటువంటి స్పందన లేదు. గ్రామపంచాయితీ ఎన్నికలు జరిగిపోయిన తర్వాత యాక్షన్ తీసుకుంటారని అనుకున్నాం. కానీ, ఇప్పుడు ఇంకా ఎక్కువ చేస్తున్నారు. నిజనిర్ధారణ కమిటీ మేం వస్తున్నామని తెలిసి, మమ్మల్ని రాకుండా అడ్డుకట్టలు వేసి, ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారు. కానీ, ఈ అడ్డుకట్టలేమీ మమ్మల్ని ఆపలేవు. మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల ప్రజలకు ఉపయోగపడే ఇసుక ఇది. దీన్ని తరలిస్తే రైతులకు నష్టం జరుగుతుంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేగా అధికారం ఇచ్చింది ఈ ఇసుకను దోచుకోవడానికేనా? అని మేం ప్రశ్నిస్తున్నాం. రేవంత్ రెడ్డి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు ఏం దొరికితే అది దోచుకుని తెలంగాణకు నష్టం చేస్తున్నరు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. పోలీసు డిపార్ట్‌మెంట్ కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. వేల టిప్పర్లు ఇక్కడ నడుస్తుంటే ప్రజలు ఆపే ప్రయత్నం చేస్తే వాళ్లను చంపేస్తామని బెదిరించడం, వాళ్లమీద పోలీసు కేసులు పెడతామని బెదిరించడం ఎంతవరకు సమంజం? కలెక్టర్‌కి, పోలీసులకు ఇవి కనబడ్తలేవా? మళ్లా ఇంత ఇసుక రవాణా జరుగుతోందని ప్రజలు, రైతులు మొత్తుకుంటా ఉంటే వాళ్లే మేం ఇసుక రవాణాను ఆపేస్తాం అని మీడియా కు ప్రకటనలు ఇస్తున్నారు. కలెక్టర్, ఎస్పీకి చెప్పినట్లు యాక్షన్ చేస్తున్నారు. వాళ్ల సపోర్ట్ తోనే ఇసుక తరలిపోతోంది. ఇసుక పెద్ద ఎత్తున తరలిపోతున్న దొంగే దొంగ అన్నట్లుగా ఎమ్మెల్యే ఇసుక రవాణాను అరికడతాం అంటూ నాటకాలు, బూటకాలు ఆడుతున్నారని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు.ఇసుక పోతే రైతులకు నీళ్లు ఆగవు. నీళ్లు నిలిచే పరిస్థితి ఉండదని అన్నారు. విషయం తెలుసుకున్న మెదక్ ఎమ్మార్వో లక్ష్మణ్ ఎస్ఐ లింగం సంఘటన స్థలానికి వచ్చారు. ఇన్ని రోజులుగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న మీరు ఏం చేస్తున్నారని వారిని పద్మ దేవేందర్ రెడ్డి ప్రశ్నించారు. వెంటనే హిటాచిలను టిప్పర్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేయాలని సూచించారు. ముందస్తు సమాచారం తెలుసుకొని అక్రమ ఇసుక రవాణా ఆపివేసి హల్దీ వాగులోకి వెళ్లకుండా పెద్ద గుంతలు తీసి హిటాచీలను కొంగోడు శివారులో పెట్టారు. అక్కడికి బిఆర్ఎస్ బృం దం చేరుకొని స్థానిక కొల్చారం ఎమ్మార్వో శ్రీనివాస్,ఎస్ఐలకు సమాచారం అందివ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న ఎమ్మార్వో ఎస్సై ఒక కంటైనర్ ను ఎలాంటి నెంబర్ ప్లేట్ అదారాలు లేని మూడు హిటాచిలను సీజ్ చేసి కొల్చారం పీఎస్ కు తరలించారు. అనంతరం బిఆర్ఎస్ బృందం మెదక్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ రాజును కలిసి 45 రోజులుగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హల్దీ వాగుల నుండి ఇసుకను తరలిస్తున్న ప్రాంతాన్ని వేసిన రోడ్ ఫోటోలను వీడియోలను కలెక్టర్ కు చూపించారు. వెంటనే అక్రమ ఇసుక రవాణాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను విజ్ఞప్తి చేశారు. లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు యం. లావణ్య రెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు ఎం అంజ గౌడ్, మాజీ ఎంపీపీ కొత్తపల్లి . కిష్టయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు,నాయకులు తదితరులు ఉన్నారు.

### ఘటనసలాన్ని సందర్శించిన ట్రైని కలెక్టర్,తహసీల్దార్

సంగాయిగూడ తండా శివారులోని హల్దీ వాగు వద్దకు బిఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున వస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న ట్రైని కలెక్టర్ హైమద్, మెదక్ తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, మెదక్ రూరల్ ఎస్ఐ లింగం లు చేరుకొని పరిశీలించారు.వాగులోకి వాహనాలు వెళ్లకుండా అడ్డంగా మట్టిపోశారు. సంఘటన స్థలం వద్ద అధికారులపై ఎమ్మెల్యే సునీత రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### రాత్రి,పగలు అనే తేడా లేకుండా ఇసుక తరలించారు
### పద్మా దేవేందర్ రెడ్డి మాజీ డిప్యూటీ స్పీకర్



మెదక్ ఎమ్మెల్యే ప్రోత్సాహంతోనే హల్దీ వాగు లోంచి రాత్రి పగలు లేకుండా ఇసుక ను అక్రమంగా హైదరాబాద్, బీదర్ లాంటి ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తి చేసిన స్పందించలేదు. దీనిని బట్టి అధికారులకు తెలిసే జరుగుతుందనే అనుమానం వ్యక్తం అవుతోంది.గరిబోళ్ళ ఇల్లు కట్టుకుందామని స్థానికులు ట్రాక్టర్లతో కొట్టుకుంటే మాత్రం వాటిని సీజ్ చేశారు. వేలాది టన్నుల ఇసుక ను తరలిస్తుంటే అధికారులు మాత్రం మొద్దు నిద్రలో ఉన్నారు. అధికార పార్టీ నేతలు, అధికారులు కుమ్మక్కయ్యారు.ఇప్పటికే అక్రమ ఇసుక రవాణా పై కెసిఆర్ దృష్టికి తీసుకెళ్ళాము. మాఫియా ఆగడాలు ఆపేవరకు పోరాటం చేస్తాం

### అధికారులు ప్రజల కోసం పనిచేస్తున్నారా.. అధికార పార్టీ కొమ్ము కాస్తున్నారా :
### సునీత రెడ్డి ఎమ్మెల్యే నర్సాపూర్



అధికారులు ప్రజల కోసం పనిచేస్తున్నారా.. అధికార పార్టీ కొమ్ము కాస్తున్నారా. 45 రోజులుగా వేలాది టన్నుల ఇసుక హల్దీ వాగులోంచి అక్రమంగా తరలుతుంటే అధికారులు పట్టించుకోవడం లేదు. కోట్లాది రూపాయల సంపద ను అధికారాన్ని అడ్డం పెట్టుకొని దోచుకుంటుంటే జిల్లా కలెక్టర్ మౌనం వహించడం దేనికి నిదర్శనం.ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాణా ను అరికట్టాలి

### అడ్డుకునోళ్లను బెదిరించడం ఎంతవరకు సమంజసం : యాదవ రెడ్డి ఎమ్మెల్సీ



ఇసుక అక్రమ రవాణా ను అడ్డుకున్నోళ్లను బెదిరించడం ఎంత వరకు సమంజసం. ఎమ్మెల్యే ను అడ్డం పెట్టుకొని అధికార పార్టీ నేతలు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. ఇప్పటికే సుమారు 5 వేల టన్నుల ఇసుక హైదరాబాద్, కర్ణాటక లాంటి ప్రాంతాలకు తరలించారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.



# కేసీఆర్ పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతలను ఎందుకు పూర్తి చేయలేదు

- పాలమూరు ఎంపీగా కేసీఆర్ ఏం చేశారు
- పదేళ్లలో గజ్వేల్ కు పాలమూరుకు ఎన్ని నిధులు ఇచ్చావో చెప్పాలి
- దేశాన్ని,రాష్ట్రాలను ఏలేది బీజేపీయే
- ఇతర పార్టీలో గెలిచినోళ్లకు కండువాలు వేసి గెలిచినమంటున్న కాంగ్రెస్
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

మెదక్ ప్రతినిధి:డిసెంబర్23(సిరి న్యూస్) :పదేండ్ల పాటు అధికారంలో ఉండి కెసిఆర్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ను ఎందుకు పూర్తి చేయలేదని మెదక్ ఎంపి రఘునందన్ రావు మండిపడ్డారు.సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ బలపరిచి గెలుపొందిన సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లను మంగళవారం మెదక్ పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ గార్డెన్స్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ పాలమూరు ఎంపీగా కెసిఆర్ ఏం చేశారో చెప్పాలన్నారు. కనీసం ఐదు సార్లు నియోజకవర్గానికి వెళ్లలేదని ఆరోపించారు.మెదక్ ఎంపీగా కూడా కెసిఆర్ ఏమి చేయలేదన్నారు.పదేళ్లలో గజ్వేల్ కు పాలమూరు కు ఎన్ని నిధులు ఇచ్చారో చెప్పిన తర్వాతనే పాలమూరు కు వెళ్లాలన్నారు. కొడుకు కేటీఆర్, అల్లుడు హరీష్ లతో అయితలేదని ఈ మధ్య కెసిఆర్ బయటకు వచ్చారని, మళ్ళీ వెళ్తే ఏడాది దాక బయటకురారన్నారు.

అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చమరగీతం పాడుతామన్నారు.భారత దేశంలో 4 వేల మందికి పైగా బీజేపీ ఎమ్మెల్యే లు గెలిచారన్నారు. దేశాన్ని, రాష్ట్రాలను ఏలేది బీజేపీ అన్నారు. దక్షిణాది రాష్ట్రాల ఎంపి లను ఇంకా బాగా పనిచేయాలని మోడీ సూచనలు చేస్తే పత్రికలు, మీడియా మాత్రం వక్రీకరిస్తూ రఘునందన్ రావు ను మందలించారని కథనాలు ఇచ్చారన్నారు.పదేళ్ల పాలనలో గజ్వేల్ కు ఎన్ని నిధులు తీసుకెళ్ళావు, పాలమూరు కు ఎన్ని ఇచ్చావో చెప్పిన తరవాత పాలమూరు కు వెళ్ళాలని డిమాండ్ చేశారు.ఎక్కడ గెలిచిన మన పార్టీ లోకి రండీ అని కాంగ్రెస్ వాళ్ళు చెప్పడం విడ్డురంగా ఉందన్నారు.మెదక్ లోనూ బీజేపీ ఎమ్మెల్యే గెలువడం ఖాయమన్నారు.రానున్న ఎంపిటిసి ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే పార్టీ నుంచి తొలగిస్తామని హెచ్చరించారు.గెలిచేటోళ్ల కాళ్లలో కట్టె పెడితే చూస్తూ ఊరుకోమన్నారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రెడీ గా ఉండాలన్నారు.మెదక్ పార్లమెంట్ పరిధిలో మెజార్టీ బీజేపీ స్థానాలు కైవసం చేసుకుంటుందని దీమా వ్యక్తం చేశారు.బీ ఫాం కు వ్యతిరేకంగా పనిచేస్తే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ మంచి ఫలితాలు సాధించిందన్నారు. గెలిచిన వాళ్లందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలి. సర్పంచ్ లుగా ప్రజల మన్నలను పొందాలన్నారు. గెలిచినా అభ్యర్థులు గ్రామభివృద్ధికి పాల్పడి మంచి పేరు తెచ్చుకోవాన్నారు. గెలిచిన సర్పంచ్ లకు ఎంపి నిధుల నుంచి ఒక్కో గ్రామానికి రూ 20 లక్షలు కేటాయిస్తానన్నారు. ఓడిపోయినా వాళ్ళు బాధపడకుండా ఓటమిని మెట్లుగా భావించుకొని ముందుకు సాగాలన్నారు.సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ లో కూడా గెలిచామన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ గుర్తుతో చాలా మంది గెలుస్తారన్నారు.దుబ్బాక లో ఎమ్మెల్యే గా ఓడిపోతే మెదక్ ఎంపి గా గెలిపించారన్నారు. ఆరు నెలల్లో వచ్చినా ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండూ ఎమ్మెల్సీ లు గెలిచామన్నారు.రాబోయే మున్సిపల్, జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో సత్తా చాటుతామన్నారు.ఈ సందర్భంగా గెలుపొందిన సర్పంచ్ లను, ఉప సర్పంచ్ లను, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్, జిల్లా ఇంచార్జీ నర్సింహ రెడ్డి,గడ్డంశ్రీనివాస్, శ్రీనివాస్, రంజిత్ రెడ్డి,సురేష్, శ్రీనివాస్ గౌడ్, శంకర్ గౌడ్, ఏంఎల్ ఎన్ రెడ్డి, శ్రీపాల్,రాగి రాములు, గడ్డం కాశీనాథ్, సతీష్,పట్టణ బీజేపీ అధ్యక్షులు నాయిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# మీ డబ్బు.. మీ హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- ఐడీఓసీలో మీ డబ్బు.. మీ హక్కు కార్యక్రమం
- హాజరైన వివిధ బ్యాంకుల, ఎల్ఐసీ ప్రతినిధులు

**మెదక్ డిసెంబర్ 23(సిరిన్యూస్) :** మీ డబ్బు.. మీ హక్కు కార్యక్రమాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపు ఇచ్చారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల కోసం మీ డబ్బు.. మీ హక్కు ప్రత్యేక కార్యక్రమాన్ని ఆర్బీఐ ఆదేశాల మేరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా మీ డబ్బు, మీ హక్కు అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. మెదక్ జిల్లాలో 1,65,053 అకౌంట్లలో 21,32 కోట్ల రూపాయలు ఉన్నాయన్నారు. బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా తదితరాలను క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో దీనిని చేపట్టారని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, బంధువులు, సమీప ప్రజలకు తెలియజేయాలని సూచించారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు.. బ్యాంకు శాఖ, భీమా సంస్థ, మ్యూచువల్ ఫండ్ సంస్థ, శిబిరం లోని స్టాక్ బ్రోకరేజీ సంస్థ, ఆన్‌లైన్ ద్వారా స్టాక్ బ్రోకర్‌లలో దేనినైనా సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ వివరాలు అందించి డబ్బులు పొందాలని పిలుపు ఇచ్చారు. కచ్చితంగా నామినీ వివరాలను ఆర్థికపరమైన లావాదేవీల్లో పెట్టాలని, అడ్రస్ మారితే బ్యాంక్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్‌బీఐ ఉద్గమ్ వెబ్‌సైట్ (https://udgam.rbi.org.in) ద్వారా పొందొచ్చని తెలిపారు. వివిధ బ్యాంకు లలో ఉన్న ఖాతాదారులకు ఈరోజు SBI నుంచి 2.07 కోట్ల రూపాయలు,యూనియన్ బ్యాంక్ 1.05 కోట్ల రూపాయల పత్రాలు అందించారు. ఈకార్యక్రమంలో ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయి కుమార్, డీజీఎం ఎస్బీఐ ఏవో భువనేశ్వరి, గోపాల కృష్ణన్, డిజియం ఎస్బిఐ నీలాక్షి సింగ్ , ఏజీఎం ఎస్ఎల్బీసీ శ్రీహరి, ఏజీఎం యూబీఐ శ్రీనివాస్, ఎస్బిఐ ఆర్. యం మారుతి, లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ తదితరులు పాల్గొన్నారు.








## నాణ్యమైన బోధన అందించాలి

- పదిలో మెరుగైన ఫలితాలు సాధించేలా చూడాలి
- ఉపాధ్యాయులకు మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ సూచన

**కొల్చారం డిసెంబర్ 23 (సిరి న్యూస్) :** మంగళవారం కొల్చారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను కలెక్టర్ తనిఖీ చేశారు.పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నలు జవాబుల రూపంలో పరీక్షించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అక్కడ జరుగుతున్న విద్యాబోధన, ఉపాధ్యాయులు, విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు గుణాత్మకమైన విద్య బోధన అందించడంతో పాటు సమయానికి నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు. పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలల తరగతి గదులు, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచి, పిల్లలకు అనువైన వాతావరణాన్ని కల్పించాలని, పరీక్షలు సమయం సమీపిస్తున్న తరుణంలో ఉత్తీర్ణత శాతం మెరుగు పర్చుటకు ప్రత్యేక క్లాసులను నిర్వహించి, పిల్లలలో ఏకాగ్రతను పెంచుటకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వారి అభ్యున్నతికి పాటుపడాలని టీచర్లను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






## జిల్లా ఎస్పీకి పదోన్నతి

- మెదక్ జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావుకు సీనియర్ ఎస్పీగా పదోన్నతి

**మెదక్ డిసెంబర్ 23(సిరిన్యూస్) :** మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు గారికి సీనియర్ ఎస్పీగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ రావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశా రు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, ఎస్పీ గారికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే డీఎస్పీలు నరేందర్ గౌడ్, సుభాష్ చంద్ర బోస్,ప్రసన్న కుమార్,రంగా నాయక్, సీఐలు, ఎస్సైలు ఇతర పోలీస్ అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.









# శాంతి, సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

- క్రిస్మస్ వేడుకల్లో మంత్రి దామోదర్ రాజనర్సింహ

**అందోల్ డిసెంబర్ 23 (సిరిన్యూస్)** :అందోల్ నియోజకవర్గ కేంద్రమైన జోగిపేటలో నిర్వహించిన క్రిస్మస్ ముందస్తు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేక్ కట్ చేసి, క్రైస్తవ సోదరసోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.ఏసు ప్రభువు చూపిన కరుణ, దయ మార్గం మానవాళికి ఆదర్శమన్నారు. సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ తోటి వారికి సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. తమ మతాన్ని ఆరాధిస్తూనే, ఇతర మతాలను గౌరవించాలన్నారు. అన్ని వర్గాల పండుగలను గౌరవించి, ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పాండు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు,పలు చర్చిల నుంచి పాస్టర్లు, క్రైస్తవ మత పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గీతంలో వైభవంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

**పటాన్ చెరు, డిసెంబర్ 23, (సిరి న్యూస్) :** హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో క్రిస్మస్ ముందస్తు వేడుకలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. శివాజీ ఆడిటోరియంలో రంగు రంగుల గంటలు, నక్షత్రాలతో అందం గా అలంకరించి, క్రిస్మస్ కు వేడుకలకు ఉత్సాహ భరితమైన, పండుగ వాతావరణాన్ని సృష్టించారు. హృదయ పూర్వక స్వాగత వచనాలతో ఆరంభమైన వేడుకలు, ఆనందం, ఉత్సాహంతో నిండి పోయాయి. శ్రావ్యమైన క్రిస్మస్ గీతాలు పండుగ స్ఫూర్తిని ఆవిష్కరించి, ప్రేక్షకులను అలరించాయి. పలువురు గీతం విద్యార్థులు ఆత్మీయంగా పాడడం తో పాటు ఉత్సాహ భరితమైన నృత్య ప్రదర్శనలు, ఆలోచనాత్మక నేటివిటీ దృశ్యం ప్రదర్శించారు. ప్రేమ, శ్రద్ధ, భాగస్వా మ్యం, మంచితనాన్ని వ్యాప్తి చేయడం, వంటివన్నీ కల గలిసి క్రిస్మస్ శోభను రెట్టింపు చేశాయి. పండుగ దుస్తులు ధరించిన విద్యార్థుల ఉత్సాహం, ప్రకాశవంతమైన చిరునవ్వులు పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించాయి. మానవాళి కోసం యేసుక్రీస్తు జననం, త్యాగంపై దృష్టి సారించి, క్రిస్మస్ యొక్క ప్రాముఖ్యతను తెలియజెప్పేలా ఒక ఆకర్షణీయమైన ఆంగ్ల నాటకాన్ని ప్రదర్శించారు. దాని శక్తివంతమైన సందేశం, ఉత్సాహ భరితమైన ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. వేడుకలలో మెరిసే నక్షత్రం,




వెండి గంట, మిఠాయి కర్ర, పుష్పగుచ్ఛము, కొవ్వొత్తి, శాంతా క్లాజ్ వంటి క్రిస్మస్ ఆభరణాలు కనులు మిరిమిట్లు గొలపడంతో పాటు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శాంతా క్లాజ్ ఉల్లాసంగా ఆడిటోరియం అంతా కలియ తిరుగుతూ, ప్రేక్షకులలో ఆనందాన్ని నింపుతూ, బహుమతులను పంపిణీ చేశారు. కర్నూలులోని రాయలసీమ విశ్వవిద్యాలయం పూర్వ ఉప కులపతి, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ బి.సుధీర్ ప్రేమ్ కుమార్ క్రిస్మస్ యొక్క నిజమైన సారాంశం, విలువలను హైలైట్ చేస్తూ స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందించారు. ఈ వేడుకలలో గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీ వీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగంక్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, ఆంగ్ల విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జోసఫ్ జయకర్ తదితరులు పాల్గొన్నారు. ఐక్యతకు ప్రతీకగా క్రిస్మస్ కేకును ఆచారబద్ధంగా కట్ చేసి, తినుబండాలన్నింటినీ అందరికీ పంచడంతో ఈ వేడుకలు ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాంప్ వాక్, ఆటలు విద్యార్థుల ప్రతిభకు గీటురాయిగా నిలిచాయి. మొత్తంమీద, ఈ ముందస్తు క్రిస్మస్ వేడుకలు బలమైన సమాజ భావనను పెంపొందించడంతో పాటు ప్రాంగణం అంతటా సామరస్యం, పండుగ ఉత్సాహాన్ని నింపాయి.







# రైతు లేనిదే రాజ్యం లేదు

- టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి
- సంగారెడ్డి లో జాతీయ రైతు దినోత్సవం

**పటాన్ చెరు, డిసెంబర్ 23, (సిరి న్యూస్) :**రైతు లేనిదే రాజ్యం లేదని టీ జీ ఐ ఐ సీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. శనివారం నాడు సంగారెడ్డి లో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రమైన రైతు వేదికలో మంజీర రైతు సమైక్య అధ్యక్షులు పృథ్వీరాజ్ అధ్యక్షతన రైతు దినోత్సవం ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీ జీ సీ సి ఐ చైర్మెన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి హాజరై మాట్లాడారు. రైతు సంతోషం గా ఉంటేనే రాజ్యాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాయితీ పక్ష పాతి అన్నారు. ఈ కార్య క్రమంలో పీ సీ సీ ఉపాధ్యక్షులు పి సంగమేశ్వర్, సంగారెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ ప్రసాద్,రాఘవేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, మనోజ్ రెడ్డి, రైతు సమైక్య నాయకులు వెంకట్రావు, జైపాల్, సంగమేశ్వర్, రవీందర్, మానయ్య, సంగ్ శెట్టి, జలీల్, పోలీస్ సంగప్ప, మహేష్, ధనుంజయ, సంగమేశ్వర్, మల్లికార్జున్ పాటిల్, చిన్న పటేల్, కుమార్, ఈశ్వర్, శివకుమార్, శెట్టి మల్లికార్జున్, ఈ కార్య క్రమానికి వ్యాఖ్యాతగా విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు మాణయ్య వ్యవహరించారు.







# మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

- నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపుకు కృషి
- నేడు నర్సాపూర్‌లో బీఆర్ఎస్ సర్పంచ్‌ల సన్మానం
- హాజరుకానున్న మాజీ మంత్రి హరీష్‌రావు

**నర్సాపూర్, డిసెంబర్ 23(సిరిన్యూస్):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ మద్దతుదారులు ఘన విజయం సాధించారు. నియోజకవర్గంలోని 7 మండలాలకు సంబంధించి 183 గ్రామ పంచాయతీలకు మూడవ విడత ఎన్నికలు నిర్వహించారు. ఇదే నియోజకవర్గానికి చెందిన హత్నూర మండలానికి తొలి విడత ఎన్నికలు జరిగాయి. మూడో విడత ఎన్నికల్లో 84 సర్పంచ్ స్థానాలను బీఆర్ఎస్ మద్దతుదారులు గెలుపొంది ప్రథమ స్థానంలో నిలిచారు. కాంగ్రెస్ మద్దతుదారులు 72 స్థానాలను గెలుపొందారు. అలాగే హత్నూర మండలంలో 12 స్థానాలను బీఆర్ఎస్ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. మొత్తంగా నియోజకవర్గంలో 96 సర్పంచ్‌లను బీఆర్ఎస్ గెలుపొందింది. మెదక్ జిల్లాలో అత్యధికంగా నర్సాపూర్ నియోజకవర్గంలోనే బీఆర్ఎస్ మద్దతుదారులు గెలుపొందడం విశేషం. మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యతను సాధించగా నర్సాపూర్‌లో మాత్రం బీఆర్ఎస్‌కు గ్రామస్థాయి ప్రజలు మద్దతు పలికారు. ఇందుకు ప్రధాన కారణం స్థానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి విశేష కృషి అని చెప్పకతప్పదు.



## అలుపెరుగని ఎమ్మెల్యే ప్రచారం

పంచాయతీ ఎన్నికల్లో నువ్వానేనా అన్నట్లుగా బీఆర్ఎస్, కాంగ్రెస్ మద్దతుదారులు హోరాహోరీగా ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో గ్రామాభివృద్ధికి నిధులు మంజూరవుతాయని మభ్యపెట్టినప్పటికీ ఎమ్మెల్యే సునీతారెడ్డిపై నమ్మకంతో గ్రామాల్లో ఓటర్లంతా బీఆర్ఎస్ మద్దతుదారులకే పట్టం కట్టారు. పంచాయతీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి ప్రతీ గ్రామ పంచాయతీని చుట్టివచ్చారు. పార్టీ మద్దతుతో పోటీ చేసిన అభ్యర్థులకు భరోసా ఇస్తూ తానున్నానంటూ ప్రచారం సాగించారు. దీంతో గ్రామ ఓటర్లు బీఆర్ఎస్‌కు పట్టం కట్టారు.







## నేడు హరీష్‌రావుచే సన్మానం...

నర్సాపూర్ నియోజకవర్గంలో గెలుపొందిన బీఆర్ఎస్ మద్దతుతో గెలుపొందిన సర్పంచ్‌లను బుధవారం నాడు నర్సాపూర్ సాయికృష్ణ గార్డెన్స్‌లో ఉదయం 11 గంటలకు సన్మానించనున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరై సర్పంచ్‌లను, ఉపసర్పంచ్‌లను, వార్డు సభ్యులను సన్మానించనున్నారు. ఈ కార్యక్రమానికి గెలుపొందిన సర్పంచ్‌లతో పాటు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొననున్నారు.





# ప్రజల నమ్మకాన్నినిలబెట్టుకోవాలి

- పాలకవర్గాన్ని సన్మానించిన మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్

**చేగుంట డిసెంబర్ 23 (సిరి న్యూస్) :**<గ్రామ ప్రజల నమ్మకాన్ని, నిబద్ధతతో, పని చేసి మాట నిలబెట్టుకోవాలని సర్పంచ్,వార్డు సభ్యులకు, చేగుంట వ్యవసాయ అధికారి హరిప్రసాద్, అన్నారు,చందాయి పెట్ వ్యవసాయ గ్రామ క్లస్టర్ వ్యవసాయ అధికారి భువనేశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్లస్టర్ పరిధిలో ఉన్న పాలకవర్గాన్ని సన్మాన కార్యక్రమం నిర్వహించారు, క్లస్టర్ పరిధిలో ఉన్న చందాయిపెట్, కసన్ పల్లి, పెద్ద శివనూర్, గ్రామ నూతన సర్పంచ్, పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చందాయి పెట్ గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా, ఉప సర్పంచ్ నగేష్ గుప్తా, పెద్ద శివనూర్ సర్పంచ్ ఎర్ర నర్సిములు, ఉపసర్పంచ్ అన్నం మల్లేష్, కసన్ పల్లి బిక్య నాయక్, ఉపసర్పంచ్ నీలంరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్,వార్డ్ మెంబర్లు, మధు యాదవ్, మంగ రామ గౌడ్, దప్పు ఉమారాణి కుమార్, దండు అమృత సతయ్యా, గౌండ ముత్యాలు స్వామి,అచంపేట్ యాదగిరి, దొబ్బల మధు, బుడ్డ మహేష్, బిట్లా మహేష్, గ్రామ ప్రజలు ఆనందస్

ఆంజనేయులు, బాసరాజు, అవుబోతు కిష్టయ్య, దండు నర్సిములు,శేఖర్, దేవి,తదితరులు పాల్గొన్నారు.







- నూతన గ్రామపంచాయతీ శేరిల్ల గ్రామ సర్పంచ్ బంజా లావణ్య

# గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా

**వెల్దుర్తి డిసెంబర్ 23,(సిరి న్యూస్) :** వెల్దుర్తి మండలం శేరిల్లా నూతన గ్రామ పంచాయతీ లో సంబురంగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు, అనంతరం కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన సర్పంచ్ బంజా లావణ్య రవి, ఉపసర్పంచ్ నవీన్ యాదవ్, మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ వార్డ్ ప్రజల రుణం తీర్చుకుంటామని వార్డ్ గ్రామాభివృద్ధి ద్యేయంగా పనిచేస్తామని అన్నారు. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహాయ సహకారంతో అలాగే మండల నాయకులు వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, జిల్లా నాయకుడు హనుమన్నగారి నరేందర్ రెడ్డి, సూచనలతో గ్రామ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని గ్రామంలో మౌలిక వసతుల



కల్పనకు సీసీ రోడ్డు లు, డ్రైనేజీ లు, వీధి దీపాలు, సమస్య ల పరిష్కారం కొరకు కృషి చేస్తామని, గ్రామంలో ఉన్న నీటి సమస్యను , అలాగే గ్రామంలో తడి పొడి చెత్త తీసుకపోవటానికి ఒక ట్రాక్టర్ కూడా ఏర్పాటు చేయాలని పాలకవర్గం తో కలిసి పంచాయతీ సెక్రెటరీ బలరామరెడ్డి కి చెప్పడం జరిగింది. శేరిల్లా గ్రామ పెద్దల సహాయ సహకారాలతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్కూటీని ఢీ కొట్టిన కారు

- యువతికి తీవ్ర గాయాలు



**మనోహరాబాద్, డిసెంబర్ 23. సిరి న్యూస్) :** అతి వేగంగా వచ్చిన కారు స్కూటీనీ ఢీ కొట్టింది. దీంతో స్కూటీ నడిపిస్తున్న యువతి తీవ్ర గాయాలపాలై అపస్మారక స్థితిలోకి చేరుకుంది. ఆ యువతిని ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన మండలంలోని కూచారం 44వ జాతీయ రహదారి యూటర్న్ వద్ద మంగళవారం చోటుచేసుకుంది. హైదరాబాద్ కు చెందిన గిల్లి గౌతమి మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ పారిశ్రామిక వాడ శివారు బండ తిమ్మాపురం, దండిగూడెం పారిశ్రామిక వాడ లో ఉన్న ఓ పరిశ్రమలో క్వాలిటీ ఎగ్జిక్యూటివ్ గా విధులు నిర్వర్తిస్తుంది. హైదరాబాద్ నుండి పరిశ్రమకు వెళ్లడానికి కూచారం యూటర్న్ వద్ద మలుగుతుండగా తూప్రాన్ నుంచి హైదరాబాద్ వెళుతున్న కారు అతివేగం గా వచ్చి ఢీ కొట్టింది. దీంతో ఆమె తలకు తీవ్ర గాయమై అపస్మారక సితిలోకి చేరుకుంది. ఇది గమనించిన స్థానికులు అటు 108 వాహనానికి, ఇటు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి ఎస్ఐ సుభాష్ గౌడ్ వచ్చి గాయాల పాలన యువతీని 108 వాహనం ద్వారా మేడ్చల్ ఆసుపత్రికి తరలించారు. విచారణ చేపట్టారు.

# రైతులకు అండగా ప్రతిఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలి









**గుమ్మడిదల, డిసెంబర్ 23 (సిరి న్యూస్) :** రైతన్నకు అండగా నిలిచేందుకు సమాజంలో ప్రతి ఒక్కరు తమ వంతు పాత్ర పోషించాలని గుమ్మడిదల మండల తహసిల్దార్ పరమేశం తెలిపారు. మంగళవారం జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని గుమ్మడిదల రైతు సంఘం అధ్యక్షులు సదానంద రెడ్డి ఆధ్వర్యంలో రైతు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పరమేశం మాట్లాడుతూ కష్టపడి రైతు పండించిన పంట వల్లే ఆహారం అందరికీ సౌలభ్యంగా దొరుకుతుందని అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించే రైతులకు ప్రభుత్వ పరంగా ఎప్పుడు మద్దతు ఉంటుందని అన్నారు. రైతు సంఘం అధ్యక్షులు సదానంద రెడ్డి మాట్లాడుతూ రైతు కష్టాల పాలైతే రాజ్యం కూడా కష్టాల పాలవుతుందన్నారు. రాత్రనకా పగలనకా కష్ట నష్టాలు వచ్చినా రైతుకు ఉన్న భూమిలో సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతూ గర్వంగా బతకగల వ్యక్తి రైతే అన్నారు. ఉత్తమ రైతు అనీఫ్ మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటలే అందరికీ ఆహారంగా అందుతుందన్నారు. దేశానికి రైతు వెన్నుముక్కలాంటోడని పేర్కొన్నారు. పంట సాగు చేసిన నాటి నుండి ఇంటికి వచ్చేవరకు రైతు కష్టాలను ఓర్చుకుంటూ ముందుకు పోతాడు అన్నారు. సాగు చేసిన పంట చేతికి వస్తుందో లేదో తెలియని పరిస్థితులు ఉన్న ఈ తరుణంలో అయినా వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతు పంటను మాత్రం సాగు చేస్తున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో పండించిన పంటకు దిగుబడి వస్తుందో రాదో తెలిసి కూడా భూమిని నమ్ముకున్న రైతు పంట మాత్రం సాగు చేయడం మానడం లేదన్నారు. రైతు వ్యవసాయాన్ని వదిలితే మనం తినే తిండి గింజలే లేకుంటా పోతాయని రైతు చేసిన సేవలు ఎన్నటికీ మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఉమాదేవి, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, రైతు సంఘం ఉపాధ్యక్షులు ఆనంద్ యాదవ్, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, పడమటి లక్ష్మారెడ్డి, స్టార్ సంజీవరెడ్డి, రంగారెడ్డి, పుట్ట నర్సింగరావు, మండలి తులసిదాస్, వెంకట్రామిరెడ్డి, మోహన్ రెడ్డి, కిచ్చన్న గారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**రైతులకు ఘన సన్మానం**

దేశానికి అన్నం పెట్టే రైతన్న లేనిదే రాజ్యం లేదని అందుకే ప్రతి రైతును సన్మానించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని పలువురు రైతులను కొనియాడారు. అందులో భాగంగా గుమ్మడిదల రైతు సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ రైతులను ఘనంగా శాలువాతో సన్మానించి మెమొంటోను అందజేశారు. ప్రతి ఏటా అధిక దిగుబడి సాధించిన రైతులను గుర్తించి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో దుకాణాల బహిరంగ వేలం



శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం

(దేవాదాయ ధర్మాదాయ శాఖ)

బీరంగూడ గుట్ట ,అమీన్ పూర్(మున్సిపాలిటీ),సంగారెడ్డి జిల్లా

బహిరంగ వేలము ప్రకటన

తేది :15-12-2025

ఇందు మూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా సదరు దేవాలయము నందు ఈ క్రింద పొందుపరచిన దుకాణముల బహిరంగ వేలములు తేది :24-12-2025 బుధవారము ఉ.10-00 గ .లకు దేవస్థాన ఆవరణలో జరుపుటకు నిర్ణయించ బడినది .

| క్ర సం | దుకాణ వివరములు | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1 | కొబ్బరి కాయల దుకాణము (అగర బత్తీలు కలుపుకొని) & పూజ సామాగ్రి | 01-01-2026 to 31-12-2026 | 2,00,000.00 |
| 2 | లడ్డు & పులి హోర ప్రసాదం | 01-01-2026 to 31-12-2026 | 1,00,000.00 |
| 3 | కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు | 01-01-2026 to 31-12-2026 | 50,000.00 |
| 4 | ఎమ్యూజ్ మెంట్ పార్క్ (జాయింట్ వీల్)- సీల్డ్ టెండర్ | శివరాత్రి జాతర-2026 | 1,00,000.00 |
| 5 | రశీదు పుస్తకముల ప్రింటింగ్- సీల్డ్ టెండర్ | 01-01-2026 to 31-12-2026 | 10,000.00 |
| 6 | తడకల పందిరి(వైట్ క్లాత్) మరియు Q – లైన్ - సీల్డ్ టెండర్ | శివరాత్రి జాతర-2026 | 10,000.00 |
| 7 | శివరాత్రి జాతర లైటింగ్ డెకరేషన్- సీల్డ్ టెండర్ | శివరాత్రి జాతర-2026 | 10,000.00 |
| 8 | దేవాలయములో పూల డెకరేషన్- సీల్డ్ టెండర్ | శివరాత్రి జాతర-2026 | 10,000.00 |
| 9 | జాతర-CC కెమెరా(5-G) ఏర్పాటు-నిర్వహణ - సీల్డ్ టెండర్ | శివరాత్రి జాతర-2026 | 10,000.00 |
| 10 | థైబజార్ | శివరాత్రి జాతర-2026 | 10,000.00 |

టెంకాయ మరియు పూజ సామాగ్రి అమ్ముకునే హక్కు : టెంకాయ మరియు పూజ సామాగ్రి దేవస్థానము వారు నిర్ణయించిన రేట్లకే అమ్మవలెను.ఒక కొబ్బరికాయ సెట్టు పూజ సామాగ్రి ధర రూ .40-00లు గ నిర్ణయించడమైనది.(కొబ్బరి కాయ, అగర బత్తీలు కలుపుకొని),ఎట్టి పరిస్థితుల లోను ధరను అధిగామించరాదు. టెంకాయ చిన్నది కాకుండా ఉండునట్లు చూసుకొనవలెను. నోట్: దేవస్థానమునకు ప్రతిదినము రెండు కొబ్బరికాయలు ఉచితముగా ఇవ్వవలెను.

ప్రసాదములు అమ్ముకునే హక్కు: లడ్డు (80 గ్రాములు)రూ20/- మరియు పులిహోర(150 గ్రాములు) రూ 15/- మాత్రమే అమ్మవలెను మరియు వి.ఐ.పి ల గురించి దేవాలయమునకు 2000(లడ్డులు మరియు పులిహోరలు)ప్యాకెట్లు ఇవ్వవలెను.

**అమీన్ పూర్, డిసెంబర్ 24 (సిరి న్యూస్) :** అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం నందు దుకాణాల సముదాయాన్ని బహిరంగ వేలం వేయుటకు నేడు బుధవారం 24-12-2025 రోజున ఉదయం 10 గంటలకు దేవస్థాన ఆవరణలో దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో వేలం వేయుటకు నిర్ణయింపబడినది.

ఒక సంవత్సరం కాలపరిమితితో

1. కొబ్బరికాయల దుకాణం మరియు పూజా సామాన్లు.
2. లడ్డు పులిహోర ప్రసాదం
3. కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనే హక్కు.
4. ఏం న్యూస్ మెంట్ పార్క్ జాయింట్ వీల్ సీల్డ్ టెండర్.
5. రసీదు పుస్తకంలో ప్రింటింగ్
6. తడకల పందిరి మరియు క్యూలైన్ ఏర్పాటు
7. శివరాత్రి జాతర లైటింగ్ డెకరేషన్
8. దేవాలయంలో పూల డెకరేషన్
9. జాతరలో సీసీ కెమెరాలు ఏర్పాటు నిర్వహణ. 10. తాయ్ బజార్ వంటి 10 దుకాణాలకు ఈ జనవరి ఒకటి 2026 నుండి 31 డిసెంబర్ 2026 వరకు కాల పరిమితితో షాపులు నడుపుకునేందుకు బహిరంగంగ వేలం ప్రకటన వేయుటకు ఆలయ కమిటీ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, దేవాదాయ శాఖ కార్యదర్శి శశిధర్ గుప్తా ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాటకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు, ఆసక్తి గల అభ్యర్థులు సకాలంలో విచ్చేసి ఇట్టి వేలంపాటలో పాల్గొనవలసిందిగ కోరారు.



# గండికుంట చెరువును కబ్జాదారుల నుండి కాపాడండి

- తహసీల్దార్ కి వినతి పత్రం అందించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదెల్లీ రవీందర్



**అమీన్ పూర్, డిసెంబర్ 24 (సిరిన్యూస్) :** అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధి బీరంగూడ లో ఉన్న గండికుంట చెరువు ప్రాంతాన్ని తప్పుడు డాక్యుమెంట్ లతో కబ్జా చేసే కబ్జారాయుల నుండి కాపాడి, వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. గండికుంట చెరువు విస్తీర్ణం 6.17 ఎకరాల భూమిని గుర్తించి సర్వే హద్దులు నిర్ణయించి కబ్జాదారులను శిక్షించాలని కోరుతూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదెల్లి రవీందర్ ఆధ్వర్యంలో తహసిల్దార్ వెంకటేశంకు వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గండికుంట చెరువును తప్పుడు సర్వే నంబర్లతో ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి చెరువులు మాయం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తక్షణమే సర్వే చేసి, హద్దులు నిర్ణయించి, చెరువు ప్రాంతాన్ని కబ్జా జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు, అట్లాగే కబ్జాలకు పాల్పడే వారిని ఎంతటి వారైనా ఉపేక్షించకుండా కఠినంగా శిక్షించాలని కోరారు, లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి, జిల్లా నాయకులు కొత్తపల్లి రమేష్, కొండ లక్ష్మణ్, పరమారెడ్డి, ప్రభాకర్, సుమన్, పెద్ద వీరేష్, సార నవీన్, మహేష్ పాల్గొన్నారు.

# ఆశావర్కర్లు సమస్యల పరిష్కారం కోసం 27న ధర్నా



**పటాన్ చెరు, డిసెంబర్ 23, (సిరి న్యూస్) :** ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27 న కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. మంగళవారం నాడు పటాన్ చెరు ఆర్ హెచ్ సి వద్ద ధర్నా నిర్వహించి మెడికల్ ఆఫీసర్ కి మెమోరండం అంద జేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం కింద 18 వేల రూపాయలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించడం లేదని అన్నారు. అందు కోసం ఆశ వర్కర్ల అందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. గత అనేక సంవత్సరాలుగా లెప్రసీ సర్వే చిన్నప్పటి కి , సర్వే చేసిన దానికి కూడా డబ్బులు ఇవ్వడం లేదన్నారు. అనేక మంది ఆశ వర్కర్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో విధులు నిర్వహించినా, నేటికీ డబ్బులు చెల్లించ కుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఆశ వర్కర్లకు పీఎఫ్, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గత అనేక సంవత్సరాలుగా ఆశా వర్కర్లు ఆందోళన చేస్తున్నా గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ వర్కర్లను పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు స్వప్న, పద్మ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.




# చావడానికి అయినా సిద్ధం

- భూములు మాత్రం ఇయ్యం తేల్చి చెప్పిన రైతులు
- సంతకాలు పెట్టడానికి నిరాకరణ



**ఝరాసంగం డిసెంబర్ 23 సిరి న్యూస్:** జాతీయ పెట్టుబడుల ఉత్పాదక మండలి ఏర్పాటులో భాగంగా రెండవ విడుత భూసేకరణ విషయంలో మండలం లోని ఎల్గోయి గ్రామానికి చెందిన రైతులు సచ్చినా నిమ్జ్ ప్రాజెక్టుకు తమ భూములు ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. మంగళవారం గ్రామంలో సర్పంచ్ దండె లక్ష్మీబాయి అధ్యక్షతన నిమ్జ్ డిప్యూటి కలెక్టర్ విశాలాక్షి, తహసీల్దార్ తిరుమలరావు రెవెన్యూ సిబ్బంది స్థానిక సీఐ హన్మంతు అద్వర్యంలో గట్టి బందోబస్తు మధ్య గ్రామ సభ ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలు సేకరించారు. రెండవ విడుత భూసేకరణలో 103 మంది రైతులు 195 ఎకరాల భూమికి సంబందించిన వివరాలు రైతుల సమక్షంలో తహసీల్దార్ చదివి వినిపించారు.ఈ సందర్భంగా రైతులు తమ అభిప్రాయాలు చెబుతూ మొదటి విడుతలో గ్రామానికి చెందిన సుమారు 1800 ఎకరాల భూమిని ప్రాజెక్ట్ నిమిత్తం ఇచ్చామని ఇప్పటికి 2013 భూసేకరణ చట్టం ప్రకారం అందవలసిన నష్ట పరిహారం సక్రమంగా అందలేదని సేకరించిన భూములలో ఇప్పటికి ఒక్క పరిశ్రమ ఏర్పాటు చేయ లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని రైతులకు, రైతు కూలీలకు పునరావాసం కల్పిస్తామని ఇచ్చిన హామీలు గాలికి వదిలేశారన్నారు. ఇప్పుడు రెండవ విడుత 103 మంది రైతులకు చెందిన 195 ఎకరాల భూమిని సేకరించ డానికి వచ్చారు. అసలు భూసేకరణ చట్టం ప్రకారం ఒక ప్రాజెక్ట్ నిమిత్తం భూమి సేకరించాలంటే ముందుగా మార్కెట్ విలువ సవరించాలని అనంతరం నోటిఫికేషన్ ఇచ్చిన నెల లోపు గ్రామసభ ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయం సేకరించాలని అదేమి చేయకుండా రైతులను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మేము సచ్చినా భూములు ఇచ్చే ప్రసక్తే లేదని రైతులు తేల్చి చెప్పారు. ఇప్పటికే నిమ్జ్ ప్రజెక్ట్‌లో పోయిన భూమిని మినహాస్తే మిగిలిన భూమి అత్యంత సారవంతమైందని అవి మూడు పంటలు పండే భూములని ఉద్యాన పంటలతో పాటు వాణిజ్య పంటలు పండే భూములు గుంజుకుంటే ఇక్కడి రైతులు వలసలు వెళ్ళే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు వాపోయారు.చివరకు ప్రాణాలైనా అర్పిస్తాం కాని ఈ భూములు ఇవ్వం అని సంతకాలు పెట్టమన్నా పెట్టకుండా ఎవరి ఇంటికి వారు వెళ్ళి పోయారు. సమావేశం చివరలో నిమ్జ్ డిప్యూటి కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సమస్యలు ఆర్అండ్ఆర్ విషయం కాని ప్లాట్ల విషయం కాని సమావేశంలో చెప్పిన అభిప్రాయాలు కాని 125,54 సర్వే నంబర్ లలో ఉన్న రైతుల సమస్యలు అన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి రైతులకు మేలు జరిగేలా చూస్తామన్నారు.



## విద్యార్థులు విద్యతో పాటు
# సమాజాన్ని అధ్యయనం చేయాలి



**పటాన్ చెరు, డిసెంబర్ 23 (సిరి న్యూస్) :** విద్యార్థులు విద్య తో పాటు సమాజాన్ని చైతన్యం చేసే దశ గా కృషి చేయాలని ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర మాజీ నాయకులు కే రాజయ్య పేర్కొన్నారు. మంగళవారం పటాన్ చెరు శ్రామిక భవన్లో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పటాన్ చెరు డివిజన్ మహాసభ జరిగింది, ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్య తో పాటు సమాజాన్ని పూర్తిగా అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు, అంతే కాకుండా విద్య కాషాయీ కరణ కు వ్యతిరేకంగా, విద్యారంగా సమస్యలపై నిరంతరం పోరాడాలని, పోరాడితేనే సౌకర్యాలు వస్తాయని ఆయన అన్నారు. విద్యార్థులు తమ పుస్తకాలతో పాటు సమాజాన్ని అధ్యయనం చేయకపోతే భవిష్యత్తు గురించి ఏమాత్రం తెలియదని ఆయన అన్నారు, సమాజంలో ఉన్న స్థితిగతులు అన్ని అధ్యయనం చేయాలని కోరారు, నిరుద్యోగం ఎందుకు పెరుగుతున్నది, పేదరికం ఎందుకు పెరుగుతున్నది, అవినీతి ఎందుకు వస్తున్నది, రైతు సమస్యలు, సంక్షోభాలు, అవినీతి అన్నిటి పై నిరంతరం అధ్యయనం చేసి తమ భవిష్యత్తును నిర్ణయించుకోవాలని ఆయన అన్నారు. సమాజాన్ని అధ్యయనం చేయకపోతే చదువుకున్న చదువుకు అర్థం ఉండదని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యను పూర్తిగా కాషాయీ కరణ చేస్తుందని ఆయన విమర్శించారు. విద్యార్థుల మనసుల్లో హిందూ, ముస్లిం మతాల ప్రాతిపదికన చీలికలు తెస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, మత రాజ్యాలలో ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన అన్నారు, మత రాజ్యాలు ఉన్నచోట నిరంతరం ఉగ్రవాదం, పేదరికం ఉంటుందని ఆయన అన్నారు. మతం వ్యక్తిగ తమని అన్నారు, విద్యారంగంలో అనేక ఆ శాస్త్రీయ భావాలు ఉన్నాయని ఆయన అన్నారు, శాస్త్రీయమైన భావాలను విద్య రంగం లో జోడించాలని ఆయన సూచించారు. విద్యా రంగానికి రోజురోజుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు తగ్గిస్తున్నాయని ఆయన అవేధవ వ్యక్తం చేశారు. విద్యార్థుల సంఖ్య పెరిగే కొద్దీ నిధులు పెరగాలని అన్నారు, కానీ విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆయన అన్నారు, ఖాళీ పోస్టులు, ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ సమస్యలు, ఫర్నిచర్, సొంత బిల్డింగులు, మంచినీళ్లు, ప్రయోగశాలలు ,ఆట వస్తువులు, స్కాలర్షిప్ల సమస్యల తోని విద్యార్థులు నిత్యం యుద్ధం చేస్తున్నారని ఆయన అన్నారు, సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటం తప్ప వేరే మార్గం లేదని ఆయన అన్నారు, పోరాడితేనే హక్కులు సౌకర్యాలు వస్తాయని ఆయన అన్నారు.



## అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి
# నిధులు మంజూరు చేయండి

- వినతి పత్రాన్ని అందజేసిన పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



**పటాన్ చెరు, డిసెంబర్ 23, (సిరి న్యూస్) :** పటాన్ చెరు డివిజన్ పరిధి లోని పలు కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందు కొరకు అవసరమైన కాలనీలలో తక్షణమే అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని మంగళ వారం నాడు పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ హైద్రాబాద్ మెట్రో పాలిటన్ అండ్ సీనరెజ్ బోర్డ్ ఎం డీ అశోక్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. నూతనంగా నిర్మించాల్సిన అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాల వివరాలు కూడా ఆయన అధికారులకు అందజేశారు. డివిజన్ పరిధి లోని శాంతి నగర్ కాలనీలో మురుగు నీటిని తరలించేందుకు నూతన 300 మిల్లీ మీటర్ల డయా మీటర్ పైపులైను వేయాలన్నారు. ఇందు కోసం నిర్మాణ అంచనా వ్యయం, 5.43 లక్షలు అవుతుందని తెలిపారు. అలాగే డివిజన్ పరిధి లోని నూతన వ్యవసాయ మార్కెట్ వద్ద నుండి బండ్ల గూడ వరకు నూతన 300 ఎం ఎం డయా మీటర్ డ్రైనేజీ పైపులైన్ నిర్మాణం చేపట్టాలని చెప్పారు. దీని నిర్మాణ అంచనా వ్యయం: 15.43 లక్షలు అవుతుందన్నారు. బాలాజీ నగర్ కాలనీలో నూతన 300 ఏం ఎం డయామీటర్ డ్రైనేజీ పైపులైన్ నిర్మాణం.1 చేపట్టాలని కోరారు. ఇందు కోసం నిర్మాణ అంచనా వ్యయం, 10.48 లక్షలు అవుతుందని పేర్కొన్నారు. డివిజన్ పరిధి లోని శాంతి నగర్ కాలనీలో ఇంటి నంబర్ 11-181 వద్ద నుండి 11-185/2 వరకు నూతన 300 ఏం ఎం డయామీటర్ డ్రైనేజీ పైపులైన్ నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ఇందు కోసం నిర్మాణ అంచనా వ్యయం, 10.28 లక్షలు వరకు ఉంటుందని వివరించారు. అన్నీ కలిపి మొత్తం 40 లక్షల అంచనా వ్యయంతో కూడిన అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కొరకు సత్వరమే నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.



▪ పాల్గొన్న మెదక్ బీజేపీ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు

# శ్రీ లక్ష్మి గణపతి శ్రీ రుద్ర శ్రీ చండీ యాగం



**తూప్రాన్ డిసెంబర్ 23 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలోఅయుత చండీయాగ యజ్ఞ కార్యక్రమాలలో భాగంగా మంగళ వారం రోజు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు పాల్గొన్నారు శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయంలో అమ్మవారి సన్నిధానంలో మహిళలు భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు అదేవిధంగా సుమారు 50 జంటలు దైవభక్తితో భక్తులు ఆయుత చండీ యాగ యజ్ఞంలో పాల్గొని ఘనమైన అయుత చండీయాగ యజ్ఞం నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు శృంగేరి కంచి పుష్పగిరి జగద్గురువుల ఆశీస్సులతో ఈ అయుత చండీయాగ యజ్ఞ కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా కనుల పండుగగా ఆలయ ప్రాంగణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయని తెలిపారు ఈ ఆయుత చండీ యాగ యజ్ఞం మహోత్సవంలో భాగంగా అమ్మవారి గుడి ప్రాంగణంలో అమ్మవారి భజన కీర్తనలు మారుమోగాయి పూజా కార్యక్రమాలలో పాల్గొన్న మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్ రావు ఆయుత చండీయాగ యజ్ఞ కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి పూజా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ వెంకటాపూర్ గ్రామంలో వెలిసినటువంటి శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఇంత పెద్ద ఆయుత చండీ యాగ యజ్ఞం కార్యక్రమము నిర్వహించడం చాలా శుభసూచికము హిందూ ధర్మాత్మిక తను చాటి చెప్పే విధంగా ఇంత మంది భక్తులు పాల్గొనడం మండలంలో ఇంత పెద్ద దేవస్థానం ఉండడము చాలా అదృష్టం అని అమ్మవారి సన్నిధానంలో జరుగుతున్నటువంటి యజ్ఞ కార్యక్రమాలు చాలా విశిష్టమైనవని అందరినీ సుఖశాంతులతో ఉండేలా ఆలయ పూజారి ఈ కార్యక్రమం నిర్మించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా భావించాలని సాయా సహకారాలు ఆయనకు ఎల్లవేళలా అందించాలని ఇలాంటి యజ్ఞాలు యాగాలు మరెన్నో నిర్వహించాలని ప్రజలకు ఆయుష్ ఆరోగ్యాలు చేకూరేలా అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారిని గణపతి దత్తాత్రేయ దేవస్థానంలో పూజలు చేసి ప్రజలంతా సుఖ శాంతులతో బాగుండాలని వేడుకుంటున్నాను అని ఇంతటి మహోన్నతమైన కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు శ్రీ లలిత పరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రధాన పూజారి రవీంద్ర శర్మ తను చేసిన యజ్ఞ యాగాల వివరాలను ఎంపీ రఘునందన్ రావుకు వివరిస్తూ అష్టోత్తర సహస్ర చండీయాగం.27-12-2022 నుంచి 31-12-2022 వరకు శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అత్యద్భుతంగా నిర్వహించడం అయినదని ఆ పరంపరలో భాగంగా 1300వ చండీయాగములు పూర్తయినందున ఆయుత చండీ మహా యాగమును నిర్వహించుటకు సంకల్పించడమైనదని కావున ఇట్టి మహత్కార్యములో పాల్గొని దర్శించి సేవించిన వారికి అమ్మవారి యొక్క పరిపూర్ణ అనుగ్రహము చేత భక్తి జ్ఞాన వైరాగ్యములు ఆయురారోగ్యము ఐశ్వర్యములు కలిగి భక్తజనములందరూ సుఖములు పొందుతూ తరించగలరని అనూటలో సందేహము లేదు కావున భక్తులెల్లరు ఇట్టి మహత్కార్యములో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు తెలుపుతూ ఎంపీ గారిని శాలువాతో సన్మానించిన ఆశీర్వదించి తీర్థ ప్రసాదలను అందించారు పూజా కార్యక్రమంలో పాల్గొన్న తూప్రాన్ బిజెపి మండల పార్ట నాయకులు వివిధ మండల గ్రామాల పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అమ్మవారి కృపతో శాంతి సౌభాగ్యాలు చేకూరుతాయని ముఖ్యంగా వెంకటాపూర్ గ్రామస్తులు యువకులు భక్తులు భారీ సంఖ్యలో సహాయ శాఖాహాలతో మరియు దాతల సహకారంతో ఆయుత చండియాగం రెండవ రోజు ప్రారంభమైందని వెంకటాపూర్ గ్రామస్తులు మరియు దాతల సహకారంతో ప్రతిరోజు ఉదయం నుండి రాత్రి వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు వారికి ఎల్లవేళలా అమ్మవారి ఆశీస్సులు గణపతి దత్తాత్రేయ ఆశీస్సులు ఉంటాయని గుడి ప్రధాన పూజారి రవీందర్ శర్మ పంతులు తెలిపారుa

# సర్వ మత పెద్దలతో బాప్టిస్ట్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు




**నార్సింగి, డిసెంబర్ 23 (సిరి న్యూస్) :** క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. మండల కేంద్రం లోని ఇండిపెండెంట్ బాప్టిస్ట్ చర్చి లో సోమవారం పాస్టర్ రూబెన్స్, సొలొమోన్ రాజు, విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా నార్సింగి నూతన సర్పంచ్ ఆకుల సుజాత, ఉప సర్పంచ్ రాజేందర్ రెడ్డి, నూతన పాలక వర్గం సభ్యులు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యపాల్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, మాజీ వైస్ ఎంపిపి మల్లేష్ గౌడ్, పట్టణ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యదర్శి భూపతి రాజు, జామియా మస్జిద్ కమిటీ అకౌంటెంట్ సలీం షేక్, కాంగ్రెస్ నాయకులు జహీర్, అన్వర్, డా. హర్షవర్ధన్, డా. పావని జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి లో సెమీ క్రిస్మస్ కేక్ ను కోసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అతిథులు మాట్లాడుతూ అందరూ ఏసు క్రీస్తు చూపిన మార్గంలో నడవాలని, ప్రేమ భావాలతో ఒకరికి ఒకరు మానవ స్వభావాన్ని తెలియ పరచాలని, ఏసు చూపిన ప్రేమ ఇతరులతో పంచుకోవాలని, ప్రతి ఒక్కరూ అన్యోన్య సహవాసం కలిగి జీవించడమే ఏసు క్రీస్తు యొక్క గొప్ప లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి బాప్టిస్ట్ సంఘ పెద్దలు రోమాల రాజు, టీ స్వామి, ప్రభాకర్, డేనియల్, జీవన్, రత్నం, బాప్టిస్ట్ విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుల మతాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా

▪ ఉపసర్పంచ్ షేక్ సద్దాం హుసేన్



**మసాయిపెట్ /చేగుంట డిసెంబర్ 23,సిరి న్యూస్) :** మసాయిపెట్ మండల పరిదిలోని చెట్ల తిమ్మాహి పల్లి గ్రామ పంచాయతీ లో ఉపసర్పంచ్ షేక్ సద్దాం హుసేన్ ను ముస్లిం మైనారిటీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా ఉపసర్పంచ్ సద్దాం హుసేన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన వార్డ్ ప్రజల రుణం తీర్చుకుంటానని , కుల మతాలకు అతీతంగా గ్రామాభివృద్ధి ద్యేయంగా పనిచేస్తానని, గ్రామ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని,గ్రామంలో మౌలిక వసతులు కల్పనకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు,ఈ కార్యక్రమం లో షేక్ సర్వర్, షేక్ మజార్, షేక్ ఇర్ఫాన్, షాదుల్లా ఖాన్, ఇలియాస్ ఖాన్, షఫీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పాలనకు పాత సమస్యలు !

- గ్రామాల అభివృద్ధికి నిధుల సంకటం
- సర్పంచులకు సవాల్‌గా అభివృద్ధి





**వెల్దుర్తి,డిసెంబర్ 23,(సిరి న్యూస్) :**ప్రజాక్షేత్రంలో గెలిచి గ్రామ ప్రథమ పౌరుడిగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ ల పై పల్లె ప్రజలు చాలా ఆశలు పెట్టుకున్నారు. పాత సమస్యలతో పాటు కొత్త ఆశలు చిగురించాయి. ముఖ్యంగా పారిశుద్ధ్యం.. నీటి ఎద్దడి, వీధిలైట్లు, సీసీ రోడ్లు, మురుగు కాలువలు ఇలా పలు సమస్యలు పాతవే అయినా.. కొత్త సర్పంచులు వాటి ప్రాధాన్యాన్ని గుర్తించి పరిష్కరించాలని ప్రజలు భావిస్తున్నారు. దీనికి తోడు ఈసారి ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన సర్పంచుల్లో ఎక్కువమంది యువకులు, కుటుంబంలో సర్పంచులుగా పనిచేసిన అనుభవం ఉన్నవారు, విద్యావంతులు, కావడంతో అభివృద్ధి ఆశలు మరింత చిగురిస్తున్నాయి. కాగా నూతన సర్పంచులు, వార్డు సభ్యులు రానున్న ఐదేళ్లలో పల్లె దశ మార్చేలా ప్రణాళికతో ముందుకు సాగాలని ఆశిద్దాం.

**కొత్త సర్పంచులు..పాత సమస్యలు..**

ఉమ్మడి వెల్దుర్తి,మాసాయిపేట్ మండలాలకు 36 పంచాయతీలు ఉన్నాయి. వీటన్నిటికీ కొత్త పాలకవర్గాలు ఎన్నికయ్యాయి. మొన్నటి వరకు జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవులకు పోటీ పడినవారు ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీలు గుప్పించారు. అందులో కొందరిపై నమ్మకంతో ప్రజలు వారికి ఓట్లు వేసి సర్పంచ్ పదవిని కట్టబెట్టారు. కొన్ని నెలలుగా గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగిన సంగతి తెలిసిందే. ఆయా శాఖల అధికారులు గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా ఉండడంతో ఎక్కడి సమస్యలు అక్కడే దర్శనమిస్తున్నాయి. కనీసం పక్షం రోజులకు ఒకసారైనా ప్రత్యేక అధికారులు పంచాయితీలను సందర్శించిన సంఘటనలు లేవు. దీంతో పంచాయతీల్లోని సమస్యలు ఇప్పుడు కొత్త సర్పంచులకు స్వాగతం పలుకుతున్నాయి. సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామపంచాయతీలకు నిధుల కొరత వేధిస్తోంది. మండలంలోని ఏ గ్రామ పంచాయతీ ఖాతాల్లో అభివృద్ధికి వినియోగించడానికి నిధులు లేవు. గత రెండు సంవత్సరాలుగా ఆర్థిక సంఘం నిధులు రాకపోవడంతో గ్రామాలు అభివృద్ధికి నోచుకోకపోయాయి. ఖజానా మొత్తం ఖాళీ కావడంతో కొత్త సర్పంచులు మొదటగా సొంత ఖర్చులను ఉపయోగించాల్సిందే. ఇప్పటికిప్పుడు ప్రభుత్వం పంచాయితీలకు నిధులు విడుదల చేసేలా కనిపించడం లేదు. దీంతో నూతన సర్పంచులకు మొదట్లోనే పాలన సవాలుగా మారనుందని చెప్పవచ్చు.

## శివంపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా రాజిపేట వెంకటేశ్వర్ ప్రమాణ స్వీకారం !



- ముఖ్యఅతిథులుగా తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా

**శివంపేట డిసెంబర్ 23( సిరి న్యూస్) :**శివంపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా రాజిపేట వెంకటేశ్వర్ మరియు ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేశం ను మరియు వార్డు సభ్యులు మెయ్యడి ముత్యాలు, ఇస్సారపు ప్రభావతి, పెద్ద గోని శ్రీనివాస్ గౌడ్, కోవూరి యాదగిరి, శేరిపల్లి నరేష్, దేవన బోయిన బాలమణి, కోళ్ల కిషన్, కమలయ్య గారి మల్లేశ్వరి, కొడకంచి స్వాతి, రెడ్డిపల్లి సరూప, పెద్ద కోళ్ల విక్రము. వార్డు సభ్యులను శివంపేట గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కమలాద్రి చారి శివంపేట గ్రామపంచాయతీ కార్యాలయం ముందర ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మార్వో కమలాద్రి చారి సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ పాలకవర్గం సభ్యులను పూలదండలు వేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ప్రమాణ స్వీకరణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా హాజరైనారు.అనంతరం నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులను పూలదండలు వేసి శాలువతో ఘనంగా సన్మానం చేసి స్వీట్స్ తినిపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ మాట్లాడుతూ నన్ను ఎన్నుకున్న గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు. ఎటువంటి భేద భావాలు చూపకుండా అందరితో మమేకమై శివంపేట గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. గ్రామంలో ఎటువంటి సమస్యలు నెలకొన్న తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే ఆ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా, తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ బాసంపల్లి రామా గౌడ్, గ్రామ తెరాస అధ్యక్షులు ముదగళ్ల లక్ష్మీనరసయ్య, శివంపేట గ్రామ కార్యదర్శి రమాదేవి, మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు శివంపేట గ్రామస్తులు తదితరులు ప్రమాణ స్వీకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఆర్డీవో జయచంద్రరెడ్డి



**చేగుంట డిసెంబర్ 23,సిరి న్యూస్) :**చేగుంట మండలం చందాయిపెట్ లో గల పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను తూప్రాన్ ఆర్ డి ఓ జయచంద్ర రెడ్డి ఈమెంట్ ఎక్స్పర్ట్ టాక్ లో కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలతో మంచి అలవాట్ల పెంపొందించుకునే, అంశంల గురించి పిల్లలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు విట్టల్ రెడ్డి, నర్సింలు, దామోదర్, యాదగిరి, గిరిధర్, సిద్ది రాములు, రాములు, శంకర్, అనిత,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**చేగుంట డిసెంబర్ 23 (సిరి న్యూస్) :** చేగుంట మండలం వల్లభాపూర్ గ్రామంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు,. నూతనంగా పార్టీలో చేరిన వారందరికీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ “ప్రజల సమస్యల పరిష్కారమే మా ధ్యేయం... అభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీనే వేదిక” అని పేర్కొన్నారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల ప్రభావంతో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగిందని వల్లభాపూర్ గ్రామ నాయకులు తెలియజేశారు..

# సర్పంచ్ ఉపసర్పంచ్‌లకు సన్మానం



**తూప్రాన్ డిసెంబర్ 23 సిరి న్యూస్) :** తూప్రాన్ మండలంలోని ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా పోటీచేసి గెలిచిన నాగులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థినీ అక్కం గారి శ్రీలత శ్రీనివాస్ రెడ్డిని ఉప సర్పంచ్ చిట్టబోయిన అర్చన నవీన్ లను మంగళవారం రోజు సన్మానించిన కావేరి గారి వెంకట్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చే విధంగా సర్పంచ్ అక్కంగారి శ్రీలత శ్రీనివాస్ రెడ్డికి అండగా ఉంటానని రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలను నిధులను గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించి వచ్చే విధంగా కమిటీ హాల్స్ గాని యూత్ భవనాలు గాని రోడ్లు ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డ్స్ కొత్త పింఛన్లు వచ్చే విధంగా కృషి చేస్తానని కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అంటే పేద ప్రజల పార్టీగా గుర్తింపు ఉన్న పార్టీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో అమలైతున్న పథకాలు రైతు భరోసా రైతు రుణమాఫీ ఇందిరమ్మ ఇల్లు గృహజ్యోతి గ్యాస్ సబ్సిడీ సన్న బియ్యం కొత్త రేషన్ కార్డ్స్ పింఛన్లు ఇవ్వడం జరిగిందని కావేరి గారి వెంకట్ రెడ్డి తెలిపారు నాగులపల్లి గ్రామ సర్పంచ్ అక్కం గారి శ్రీలత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ఎలాంటి సమస్యలు ఉన్నా అందుబాటులో ఉంటూ గ్రామంలోనే గ్రామ ప్రజలతోనే ఉంటానని మాట ఇచ్చి గెలుపొందిన నాగులపల్లి గ్రామ పంచాయతీ ప్రజలకు కష్టసుఖాలలో తోడుగా ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు సాగుతానని ఈ రకంగా నన్ను గెలిపించిన నాగులపల్లి గ్రామపంచాయతీ ప్రజలకు ధన్యావాదాలు తెలిపిన నాగులపల్లి సర్పంచ్ అక్కం గారి శ్రీలత శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నాగులపల్లి మాజీ సర్పంచ్ భగవాన్ రెడ్డి రాజేందర్ రెడ్డి మరియు ఇతర నాయకులు కార్యకర్తలు

# కార్మికులకు వేతనాలు ఇవ్వని యాజమాన్యం



**మనోహరాబాద్, డిసెంబర్ 23. సిరి న్యూస్) :** రోజుకు 12 గంటల పాటు కార్మికులతో పని చేయించుకున్న పరిశ్రమ యాజమాన్యం, కాంట్రాక్టర్ లు జీతాలు ఇవ్వకపోవడంతో పూట గడవక అర్ధాకలితో అలమటిస్తున్న కార్మికులకు అండగా సిఐటియు నాయకులు పరిశ్రమ ముందు ధర్నా నిర్వహించారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కూచారం గ్రామ శివారు 44వ జాతీయ రహదారి వెంట ఉన్న గ్లోబల్ స్టీల్ పరిశ్రమలో గత మూడు నెలల నుండి కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదని జిల్లా సిఐటియు అధ్యక్షులు మల్లేశం ఆరోపించారు. తమకు ఉన్న సమాచారం మేరకు గత వారం రోజుల క్రితం పరిశ్రమకు వచ్చి యాజమాన్యాన్ని కలిసి కార్మికులకు వేతనాలు ఇవ్వాలని తెలుపగా లేబర్ అధికారి వచ్చిన తర్వాత వేతనాలు ఇస్తామని తెలిపారు అన్నారు. నేటికీ వేతనాలు ఇవ్వకపోవడంతో మంగళవారం పరిశ్రమ వద్దకు వచ్చి యాజమాన్యన్నీ కలిసామన్నారు. కాంట్రాక్టర్ వెళ్లిపోయాడని తమకు సంబంధం లేదని దొంగ మాటలు చెబుతున్నారని ఆరోపించారు. తక్షణమే అక్టోబర్, నవంబర్, ఈ నెల డిసెంబర్ 15 వరకు మూడు నెలల వేతనాలు తక్షణమే కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేయగా తమకు సంబంధం లేదని యాజమాన్యం మాట మారుస్తున్నారని మండిపడ్డారు. పరిశ్రమ గేటు ముందు ఉదయం నుండి



సాయంకాలం వరకు కార్మికులతో ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం, లేబర్ అధికారులు తక్షణమే స్పందించి అమాయకులైన కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకొని వేతనాలు ఎగగొట్టుదామని ప్రయత్నిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మల్లేశం డిమాండ్ చేశారు. రెండు రోజుల్లో కార్మికులకు వేతనాలు ఇవ్వకుంటే నిరవధికంగా పరిశ్రమ ముందు ధర్నాలు, ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# విద్యార్థులకు ఆత్మరక్షణ కోసం కరాటే అవసరం



**అల్లాదుర్గం.. సిరి న్యూస్ ( డిసెంబర్ 23):** విద్యార్థులకు ఆత్మ రక్షణ కోసం కరాటే అవసరమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే సత్యయ్య అన్నారు. అల్లాదుర్గం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి రేణుక రెడ్డి సౌజన్యం తో ప్రభుత్వ జూనియర్ కళాశాల అల్లాదుర్గం విద్యార్థులకు కరాటే శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నాడు, కళాశాల ఆవరణలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య శిక్షకులుగా జాతీయ కరాటే ఛాంపియన్ బాగయ్య వ్యవహరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు చదువుతోపాటు ఆత్మ రక్షణ కొరకు, జీవితంలో తనను తాను సంరక్షించుకొని ధైర్యం పొందే విధంగా తయారు చేయాలని సంకల్పంతో కరాటే శిక్షణ ముక్యంగా విద్యార్థినిల కొరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం వారం లో ప్రతి బుధవారం, శనివారం, లలో కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ గారికి శిక్షకులు బాగయ్య గారికి, తల్లిదండ్రుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల అధ్యాపకులు తుకారం, శ్యామ్ రావు, రవికుమార్ ,రవీందర్, నరసింహారెడ్డి, శివకుమార్,శంకర్ తో పాటు విద్యార్థిని, విద్యార్థులు లు పాల్గొన్నారు.

# 44 జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్



**తూప్రాన్ డిసెంబర్ 23 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని నేషనల్ హైవే 44వ జాతీయ రహదారిపై నర్సాపూర్ బ్రిడ్జి వద్ద మంగళవారం రోజు మధ్యాహ్నం లారీలు ఒకదానిని ఒక లారీ ఓవర్ టెక్ చేసే క్రమంలో మూడు లారీలు ఓవర్ టాక్ చేసుకుంటూ ఢీకొనడంతో సుమారు రెండు కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులకు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి పోలీస్ సిబ్బంది నేషనల్ హైవే సిబ్బంది వచ్చి టాపిక్ ను క్లియర్ చేశారు ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్లకు ఇతరులకు ఎలాంటి ప్రాణ అపాయం జరగలేదు ఊపిరి పీల్చుకున్న లారీ డ్రైవర్స్ పోలీస్ అధికారులు

# రేపు చేగుంటలో మంత్రి పర్యటన

- నూతనసర్పంచ్ లకు సన్మానం
- కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయనున్న మంత్రి వివేక్



**చేగుంట డిసెంబర్ 23,సిరి న్యూస్) :** ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి , దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి,చేగుంటపట్టణకేంద్రం లోగల రైతువేదిక వద్ద మండలం ఉన్న లబ్ధిదారులకు, కళ్యాణ లక్ష్మి& షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ నిర్వయించి, అనంతరం మండల లో ఉన్న నూతన సర్పంచులకు ఘన సన్మానం కార్యక్రమం నిర్వహించబడుతుందని చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ తెలిపారు,

# మనస్థాపంతో తండ్రి ఆత్మహత్య

**చేగుంట, డిసెంబర్ 23 (సిరి న్యూస్) :** చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముప్పిడి స్వామి ( 43 )తన కొడుకు ప్రేమ విషయములో మనస్థాపము చెంది ఈరోజు తన వ్యవసాయ పొలం వద్ద తాడుతో ఉరివేసుకొని చనిపోయినాడు, ఇట్టి విషయములో మృతిని భార్య ముప్పిడి లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు.

## నీటి వనరుల, జలాశయాల గణనకు రైతులు సహకరించాలి

- ఇన్‌ఛార్జి తహసీల్దార్ శ్రీకాంత్



**నార్సింగి, డిసెంబర్ 23 (సిరి న్యూస్) :** తహసీల్దార్ కార్యాలయం లో ఎన్యూమరేటర్లకు మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు ఇంచార్జి తహసీల్దార్ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ శిక్షణా తరగతులకు మండల ప్రణాళిక గణాంక అధికారి మల్లేశం, ఎన్యూమరేటర్లు హాజరయ్యారని, ఈ కార్యక్రమంలో 7 వ చిన్న నీటి వనరుల గణన, 2 వ జలాశయాల గణన (2023-24) సర్వే చేయడం పై శిక్షణ జరిగినట్లు తెలిపారు. నీటి వనరులు, జలాశయాల గణన ప్రభుత్వానికి నీటి వనరుల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం, ఉచిత విద్యుత్, యూరియా సరఫరా వంటి పథకాల అమలుకు తప్పనిసరి అని అన్నారు. గ్రామాలలో సర్వే కోసం ఎన్యూమరేటర్లు వచ్చినప్పుడు రైతులు సహకరించాలని ఇంచార్జి తహసీల్దార్ శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు.



# బీఆర్ఎస్ సర్పంచ్‌లు అత్యధింగా గెలవడం సంతోషకరం

- గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి

**గజ్వేల్ డిసెంబర్ 23 (సిరి న్యూస్) :** గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నాడు కుకునూరుపల్లి మండల గ్రామాలు మంగోల్ మరియు బొప్పాయిపల్లి గ్రామాల సర్పంచ్ లు కర్ణాకర్ మరియు సంపత్ లతో పాటు నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్లను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి అనంతరం వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం లో అత్యధిక స్థాయిలో 92 గ్రామాలలో బిఆర్ఎస్ సర్పంచ్ లు గెలవడం సంతోషకరమని గజ్వేల్ నియోజకవర్గం లో గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కుంటిపడిందని



గడిచిన రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వంలో తట్టెడు మన్ను కూడా ఎత్తలేదని, రోడ్లకు గుంతలు పడితే పూడ్చలేదని, రైతులకు యూరియాను కూడా సరఫరా చేయని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అమలుకాని 420 హామీలు ఇచ్చి సాధ్యంకాని 6 గ్యారంటీలు ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా మోసం చేసిందన్నారు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దిగజార్చిందన్నారు గడిచిన రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మూడు లక్షల కోట్ల అప్పు చేశారన్నారు ఏ కార్యక్రమానికి ఈ అప్పు వినియోగించారో ఏ ఒక్క కొత్త ప్రాజెక్టును కట్టారో ఏ అభివృద్ధి సంక్షేమానికి మూడు లక్షల కోట్లు వినియోగించారో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు అలాగే కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసివేస్తామనడం పేద ప్రజల నడ్డి విర్చడమే అని మండిపడ్డారు ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతనో గ్రామాలలో గెలిచిన సర్పంచ్ కూడా అంతేగాని తెలిపారు గ్రామాలకు రావాల్సిన నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకునే హక్కు ఎవరికి లేదన్నారు గెలిచిన సర్పంచ్ లు అందరు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను వింటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని గ్రామాలను అభివృద్ధి బాట పట్టించాలని మేం ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటామని భరోసానిచ్చారు ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు, కోలా సదుణ రవి, మాజీ సర్పంచ్ ఆప్షన్ నెంబర్ సలీం, మాజీ సర్పంచ్ కోల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి,అహ్మద్, రెడ్డమైన రవి, కనకరాజు,నరసింహారెడ్డి,బాబు,భాను, కర్ణాకర్ గౌడ్ నాగరాజు, సుదర్శన్, బ్రహ్మాచారి, రవి తదితరులు పాల్గొన్నారు..

# స్పైస్ వరల్డ్ స్కూల్లో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు



**గజ్వేల్ డిసెంబర్ 23 (సిరి న్యూస్) :**మనం తినే ప్రతి మెతుకు వెనుక ఒక రైతు పడ్డ కష్టం, చెమట చుక్కలు ఎండనక, వాననక,పగలనక,రాత్రనక అహర్నిశలు శ్రమించి దేశానికి అన్నం పెడుతున్న రైతన్నల యొక్క నష్టాలు కష్టాల గురించి సిద్దిపేట లో గల స్పైస్ వరల్డ్ స్కూల్ విద్యార్థులు వారి నృత్యాలతో చాలా అద్భుతంగా చూపించడం జరిగింది.. ప్రిన్సిపాల్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతు రైతులే దేశానికి వెన్నుముకలంటివారని. అహర్నిశలు కష్టపడుతున్న రైతుల పనులు గురించి ఈ కార్యక్రమంలో విద్యార్థులు చాలా చక్కగా వివరించారని.మట్టిని దైవంగా భావిస్తాడు.రైతు పైరును ప్రాణంగా భావిస్తాడు స్వేదంతో పంట పండిస్తాడు.అందరికీ అన్నం పెడుతున్నాడు... రైతు రాజ్యం రావాలని...రైతే రాజు కావాలని కోరుకుంటూ...జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎర్రబోలు శ్రీకాంత్ రెడ్డి మరియు ఎర్రబోలు రాజిరెడ్డి, ఎర్రబోలు రాజారెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు

# 5వ వార్డు అభివృద్ధికి కృషిచేస్తా

- తుమ్మ నాగయ్య



**గజ్వేల్, డిసెంబర్ 23 (సిరి న్యూస్)** :కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామ 5వ వార్డు అభ్యర్తిగా గెలిచి సోమవారం రోజున ప్రమాణస్వీకారం చేసిన తుమ్మ నాగయ్య. అనంతరం మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా వార్డులో పారిశుధ్య, వీధిదీపాలు, నీటి సౌకర్యం ఇంకా ఏ సమస్య ఉన్న సేవకుడిగా పనిచేస్తానని వార్డు ప్రజలకు అన్నివేళలో అందుబాటులో ఉంటానన్నారు..

# సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో ప్రీ క్రిస్మస్ వేడుకలు

- పాఠశాలలో క్రిస్మస్ క్రిబ్ ను ప్రారంభించిన రెవరెండ్ ఫాదర్ బి.జోసఫ్
- ఇతరులను మనం ప్రేమిస్తే ,ఇతరులు మనల్ని ప్రేమిస్తారు అన్నది దైవ వాక్యం

**సంగారెడ్డి డిసెంబర్ 23 (సిరి న్యూస్):** ఈ రోజు అనగా 23 డిసెంబర్ 2025 ,మంగళవారం నాడు సంగారెడ్డి పట్టణంలోని స్థానిక శాంతినగర్ లో గల సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో ప్రీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమ ప్రారంభంలో 9వ తరగతికి చెందిన చిరంజీవి అస్మిత ప్రదర్శించిన స్వాగత నృత్య గీతంతో కార్యక్రమం ఆరంభమైనది. తదుపరి రెవరెండ్ ఫాదర్ ఈ.జోసఫ్ రెడ్డి యేసు క్రీస్తు బాల్యాన్ని గురించిన జ్ఞాపకాలను గుర్తుకుతెచ్చేలా క్రిస్మస్ క్రిబ్ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం దైవ వాక్యములను అందరికి తెలియజేశారు. అనంతరం సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల డైరెక్టర్ ఈ.విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ,విద్యార్థులందరు ఆయురారోగ్యాలతో ఉండాలని , మంచి ఆలోచనతో పాఠశాలకు తిరిగిరావాలనీ , మంచిని ప్రేమిస్తే ,ఆ మంచే మనల్ని కాపాడుతుందన్నారు.తదుపరి పాఠశాల యాజమాన్యం వారు సామూహికంగా కేక్ కట్చేసి క్రిస్మస్ పండుగకు ఆహ్వానాన్ని పలికారు.అనంతరం విద్యార్థులచేత వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహింపజేశారు. ఇట్టి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన రెవరెండ్ ఫాదర్ గౌరవ బి. జోసెఫ్, సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల ఫౌండర్ మరియు చైర్మన్ ఈ.పాపులమ్మ సలోమన్ రెడ్డి , సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల డైరెక్టర్ ఈ. విజయ్ కుమార్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ మరియు అకాడమిక్ డైరెక్టర్ ఈ. అరుణారెడ్డి , అడ్మినిస్ట్రేటివ్ హెడ్ ఈ.జయబాల రెడ్డి , సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఈ .జ్యోతి రెడ్డి , పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్ లక్కి శెట్టి పాల్గొన్నారు..



# ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి
- ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**గుమ్మడిదల, డిసెంబర్ 23 (సిరి న్యూస్) :** ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని ఎల్లమ్మ తల్లి దీవెనలు ఎప్పుడూ ఉండాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని వీరన్నగూడెం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పండుగను వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైనారు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి కుమార్ గౌడ్ తో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి చల్లని దీవెనలతో ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఘనంగా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు, కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మమత వేణు, మమ్మద్ హుస్సేన్ గణేష్అప్ప, లక్ష్మీనారాయణ, వీరేశం, కుమార్ ,అశోక్ ,గువ్వ గణేష్ , విజయ్,వినోద్, గోపాల్, అజీజ్ పాషా, షఫీ , శ్రీనివాస్,నాగరాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.